# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 104 | బుధవారం 17, డిసెంబర్ 2025 | పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## మహాత్ముడిని అవమానిస్తారా?

ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదు
గ్రామీణ ప్రజలకు అన్యాయం చేస్తున్న కేంద్రం
యువతకు ఉద్యోగాలు కల్పించడం లేదు
గ్రామీణ పేదల పొట్టకూడా కొడుతున్నారు
పేదలంటే బీజేపీకి మొదటి నుంచి చిన్నచూపే
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టడంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మహాత్మాగాంధీ ఆదర్శాలను అవమానించడమే లక్ష్యంగా కేంద్రం ఈ చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. దేశంలో ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైన మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును నాశనం చేసిందని, ఇప్పుడు గ్రామీణ ప్రజల జీవనాధారమైన ఉపాధినీ కబళించేందుకు ప్రయత్నిస్తోందని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. ఈ ప్రజావ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఐక్యంగా ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి నిరసన తెలియజేస్తాయని ..మిగతా 3లో



## లీక్ చేసిందెవరు?

మోడీ తెలంగాణ పార్టీ బలోపేతంపై సూచనలు చేశారు
సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని సూచించారు
సొంతపార్టీ ఎంపీలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం




**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
ప్రధాని నరేంద్ర మోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ ఎంపీలతో జరిగిన సమావేశానికి సంబంధించిన అంశాలు లీక్ కావడంపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో చర్చించిన విషయాలను బయటకు వెల్లడించవద్దని ప్రధాని స్పష్టంగా సూచించారని, అయినప్పటికీ ఆ వివరాలు మీడియాలోకి రావడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆ అంశాలను బయటకు చెప్పిన వారు ఎవరో తెలిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆ సమావేశంలో ప్రధాని మోదీ పార్టీ బలోపేతంపై కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా ఉండాలని, ప్రజల్లోకి వెళ్లి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రధాని కోరినట్లు చెప్పారు. తెలంగాణలో బీజేపీని మరింత ..మిగతా 2లో

## జీహెచ్ఎంసీ డీలిమిటేషన్‌పై రగడ

కౌన్సిల్ సమావేశంలో
బీజేపీ సభ్యుల నిరసన
డీలిమిటేషన్ కోసం
జీహెచ్ఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం
డివిజన్ల పునర్విభజనను
వ్యతిరేకించిన బీజేపీ కార్యకర్తలు
తీవ్రమైన నిరసనల మధ్య
కౌన్సిల్ సమావేశం వాయిదా



02



# తెలంగాణకు నిధులివ్వండి

విద్యాభివృద్ధికి సహకరించండి
తెలంగాణకు ఐఐఎం మంజూరు చేయండి
ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్
స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నాం
వాటికి 30 వేల
కోట్ల రూపాయలు ఖర్చవుతుంది
ఆ మొత్తాన్ని ఎఫ్ఆర్‌బీఎం నుంచి
మినహాయించండి
కేంద్రానికి ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి విజ్ఞాపనలు

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్ర విద్యా రంగ అభివృద్ధి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్టు, ఐఐఎం స్థాపన వంటి కీలక అంశాలపై చర్చించారు. ముందుగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి... తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను ఆమెకు అందజేశారు. రాష్ట్రంలో 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కొక్కటిగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం, ఉన్నత విద్యా సంస్థల అభివృద్ధికి సుమారు రూ.30 వేల కోట్లు అవసరమవుతుందని, ఈ మొత్తానికి తీసుకునే రుణాలను ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బీఎం) పరిధి నుంచి మినహాయించాలని ..మిగతా 2లో

## ప్రపంచస్థాయి ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్టు

వచ్చే నెలలో ట్రయల్‌రన్ నిర్వహిస్తాం
వచ్చే ఏడాది జూన్ నాటికి
ప్రారంభించాలని కసరత్తు చేస్తున్నాం
ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ
గుర్తింపు తీసుకొస్తాం
కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు


03

## పంచాయతీ ఎన్నికల్లో పైచేయి సాధించాం

పల్లె పల్లెనా కాంగ్రెస్
ఆధిపత్యం కనబరిచింది
బీఆర్ఎస్ తప్పుడు
ప్రచారాన్ని జనం నమ్మలేదు
ఇందిరమ్మ ఇండ్లపై
తప్పుడు ప్రచారం చేశారు
బీఆర్ఎస్ పాలనలో
ఒక్క ఇల్లు అయినా ఇచ్చారా?
పంచాయతీ రాజ్ శాఖ
మంత్రి సీతక్క వ్యాఖ్యలు



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ..మిగతా 2లో

## సర్పంచులు గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి

మధిరలో నూతన సర్పంచులకు
డిప్యూటీ సీఎం సన్మానం
గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న భట్టి
2047 విజన్‌తో తెలంగాణ నిర్మాణం
సంక్షేమం,
పెట్టుబడులపై ప్రభుత్వ ఫోకస్


02



పశ్చిమబెంగాల్ క్రీడాశాఖ మంత్రి
అరూప్ బిస్వాస్ రాజీనామా

సీఎం మమతా బెనర్జీ ఆమోదం
మెస్సీ పర్యటనలో
గందరగోళమే కారణం
క్రీడా శాఖ బాధ్యతలు
మమత చేతికి
02

## యూరియా బ్లాక్ మార్కెట్‌కు చెక్.. కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్

ఇకపై యాప్‌లోనే యూరియా
యూరియా పక్కదారి
పట్టకుండా సర్కార్ కొత్త ప్లాన్
పంటల సర్వేకు జర్మనీ
కంపెనీతో తుది దశలో చర్చలు


02

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార మదంతో వ్యవహరిస్తున్నారు

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార
గర్వం పెరిగిపోయిందన్న కేటీఆర్
ప్రభుత్వ నిధులు, ఇందిరమ్మ ఇళ్లు
నేతల సొంత ఆస్తి కాదని స్పష్టీకరణ
యూరియా కొరతను
కప్పిపుచ్చుకునేందుకే కొత్త యాప్ డ్రామా
బీసీ రిజర్వేషన్లు తగ్గించి రేవంత్ రెడ్డి
మోసం చేశారని విమర్శలు
మరో రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం
పడిపోవడం ఖాయం అని వ్యాఖ్యలు


03


www.prajaswaramdaily.com
WWW.PRAJASWARAMDAILY.COM

## పశ్చిమబెంగాల్ క్రీడాశాఖ మంత్రి
# అరూప్ బిస్వాస్ రాజీనామా



- **సీఎం మమతా బెనర్జీ ఆమోదం**
- **మెస్సీ పర్యటనలో గందరగోళమే కారణం**
- **క్రీడా శాఖ బాధ్యతలు మమత చేదికి**

**కోల్‌కతా, (ప్రజాస్వరం):**

అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనలో భాగంగా 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (GOAT) ఇండియా టూర్ 2025' కార్యక్రమం కోల్‌కతాలో గందరగోళంగా మారిన సంఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. డిసెంబర్ 13న సాల్ట్ లేక్ స్టేడియం (వివేకానంద యువ భారతి క్రీడంగణం)లో జరిగిన ఈ కార్యక్రమంలో సరైన ఏర్పాట్లు లేకపోవడంతో మెస్సీని సరిగ్గా చూడలేక నిరాశకు గురైన అభిమానులు విధ్వంసానికి దిగారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ పశ్చిమ బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిస్వాస్ మంగళవారం (డిసెంబర్ 16) రాజీనామా చేశారు. వెంటనే ఆ రాజీనామాను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆమోదించారు. ప్రస్తుతం క్రీడా శాఖ బాధ్యతలను మమతా స్వయంగా చేపట్టారు.

అరూప్ బిస్వాస్ చేతితో రాసిన లేఖలో... "డిసెంబర్ 13న యువ భారతి క్రీడంగణంలో మెస్సీ సందర్శన సందర్భంగా ఏర్పడిన పరిస్థితులపై మీరు ఇప్పటికే విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. నిష్పక్షపాత దర్యాప్తు జరిగేందుకు నేను క్రీడా మంత్రి పదవి నుంచి తప్పుకుంటున్నాను" అని పేర్కొన్నారు. టీఎంసీ నాయకుడు కునాల్ ఘోష్ ఈ లేఖను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అరూప్ బిస్వాస్ మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడిగా, టీఎంసీ సీనియర్ నేతగా పేరు పొందిన వ్యక్తి. ఈ రాజీనామాతో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మరింత వేడెక్కాయి.

**ఘటన ఏమిటి ?**

మెస్సీ GOAT ఇండియా టూర్‌లో మొదటి దశగా డిసెంబర్ 13న కోల్‌కతా చేరుకున్నారు. సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో మెస్సీ కేవలం 2022 నిమిషాలు మాత్రమే ఉన్నారు. ఆయన చుట్టూ మంత్రి అరూప్ బిస్వాస్, ఇతర ప్రముఖులు, వీఐపీలు గుమికూడడంతో భారీ మొత్తంలో టికెట్లు కొన్న అభిమానులకు మెస్సీ సరిగా కనిపించలేదు. దీంతో నిరాశకు గురైన వేలాది మంది అభిమానులు స్టేడియం సీట్లు పీకి పారేశారు, బాటిళ్లు విసిరారు, గేట్లు ఎక్కే ప్రయత్నం చేశారు. సుమారు రూ.2 కోట్ల విలువైన స్టేడియం ఆస్తులు ధ్వంసమయ్యాయి. పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. ఈవెంట్ నిర్వాహకుడు సతద్రు దత్తాను పోలీసులు అరెస్టు చేశారు. 14 రోజుల పోలీస్ కస్టడీకి కోర్టు పంపించింది. మంత్రి అరూప్ బిస్వాస్ మెస్సీతో సెల్ఫీలు తీసుకోవడం, తన కుటుంబ సభ్యులతో ఫొటోలు తీయించడం అభిమానుల్లో మరింత ఆగ్రహాన్ని రేపింది. "మెస్సీని చూడాలని వచ్చాం... కానీ అరూప్ బిస్వాస్ మాత్రమే కనిపించాడు" అంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి.

**మమతా బెనర్జీ స్పందన**

ఘటన జరిగిన రోజే మమతా బెనర్జీ మెస్సీకి, అభిమానులకు క్షమాపణలు చెప్పారు. "మెస్సీకి, క్రీడా ప్రేమికులకు నేను హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నాను. ఈ దుర్ఘటనపై నేను లోతుగా బాధపడ్డాను" అని ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. విచారణ కోసం రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేశారు. అలాగే డీజీపీ రాజీవ్ కుమార్, బిధన్నగర్ సీపీ ముఖేష్ కుమార్, యువజన వ్యవహారాలు & క్రీడా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేష్ కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. డీసీపీ అనీష్ సర్కార్‌పై శాఖాపరమైన చర్యలు ప్రారంభించారు.

**రాజకీయ దుమారం**

ఈ ఘటనపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. "మమతా బెనర్జీకి సిగ్గు లేదా? ప్రపంచ స్థాయి అవమానం" అంటూ ప్రతిపక్ష నేత సువేందు అధికారి మమతా రాజీనామా డిమాండ్ చేశారు. టికెట్ ధరలు తిరిగి ఇవ్వాలని, నిర్వాహకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా మెస్సీ పర్యటనలో కోల్‌కతా ఎపిసోడ్ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి పెద్ద మచ్చగా మిగిలిపోయింది. విచారణ ఫలితాలు ఏమవుతాయో చూడాలి.

## పంచాయతీ ఎన్నికల్లో
# పైచేయి సాధించాం

మొదటిపేజీ తరువాయి



తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె... ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రుల నాయకత్వంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో తన బలాన్ని చాటిందని పేర్కొన్నారు.

ఈ ఎన్నికలు గ్రామాలకు పూర్తిస్థాయి నిధులు అందేలా చేయడమే లక్ష్యంగా నిర్వహించినట్లు సీతక్క వివరించారు. అలాగే బీసీలకు కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వంతో పోరాటం కొనసాగుతూనే ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర విమర్శలు గుప్పించిన మంత్రి సీతక్క... సమ్మక్కసారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని హెచ్చరించారు. ''రాళ్లు కాదు... రాతి శిలలపై చెక్కిన చరిత్రే ఆదివాసీల అస్థిత్వానికి, సంస్కృతికి నిదర్శనం. మా ఆదివాసీ దేవతల జోలికి వచ్చినా, మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేసినా ఊరుకునేది లేదు'' అని ఆమె గట్టిగా హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై బీఆర్ఎస్ నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించిన సీతక్క... పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లు కూడా ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే వేలాది ఇళ్లను పేదలకు అందజేసిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత చీరలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద విద్యార్థులకు గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాలు రావడం కొందరికి కళ్లమంటగా మారిందని ఎద్దేవా చేశారు. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళ సర్పంచ్‌గా గెలిచినందుకు భూములు లాగేసుకుంటారని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం నీచమైన రాజకీయమని సీతక్క తీవ్రంగా ఖండించారు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల శక్తివంతం చేయడం, ఆదివాసీల ఆత్మగౌరవం కాపాడటంపై దృష్టి సారించిన నేపథ్యంలో మంత్రి సీతక్క వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించాయి. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిపత్యం సాధించడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని తెరుస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణకు నిధులివ్వండి

మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి చేశారు. విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని మానవ వనరుల అభివృద్ధిలో పెట్టుబడిగా పరిగణించాలని కోరారు.

ఈ స్కూల్స్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు (రాష్ట్ర విద్యార్థుల్లో దాదాపు 90 శాతం) కార్పొరేట్ స్థాయి విద్య, పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వివరించారు. ప్రతి స్కూల్‌లో 2,560 మంది విద్యార్థుల సామర్థ్యం ఉండనుంది. మొత్తంగా 2.7 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా, 4 లక్షల మందికి పరోక్షంగా లాభం చేకూరనుంది. ఈ కార్యక్రమాన్ని ప్రశంసించిన నిర్మలా సీతారామన్... ప్రత్యేక ప్రయోజన సంస్థ (స్పెషల్ పర్పస్ వెహికల్ ఎస్‌పీవీ) వివరాలు పంపాలని, వాటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని సూచించారు.

అనంతరం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయిన సీఎం రేవంత్... హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐఐఎం కోసం హైదరాబాద్ పరిధిలో 200 ఎకరాల భూమిని గుర్తించినట్లు తెలిపారు. ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని, అనుమతులు ఇస్తే వెంటనే తరగతులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు (కేంద్రీయ విద్యాలయాలు), 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కోరారు.

హైదరాబాద్‌కు దేశవ్యాప్తంగా రోడ్డు, రైలు, విమాన మార్గాల ద్వారా అత్యుత్తమ కనెక్టివిటీ ఉందని, దేశంలోని పలు రంగాల్లో ప్రముఖులను ఇచ్చిన నగరమిదని సీఎం గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి ఒక ఐఐఎం మంజూరు చేసే విధానం ఉన్న నేపథ్యంలో తెలంగాణకు మంజూరు చేయాలని నొక్కి చెప్పారు.



మొత్తంగా రాష్ట్ర విద్యా రంగాన్ని బలోపేతం చేయడం, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై దృష్టి సారించిన ఈ భేటీలు ప్రాధాన్యత సంతరించాయి. రాష్ట్ర అభివృద్ధి, మానవ వనరుల పెంపుదలకు కేంద్ర సహకారం అవసరమన్న సీఎం రేవంత్ రెడ్డి వైఖరి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# లీక్ చేసిందెవరు?

మొదటిపేజీ తరువాయి




బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారని వివరించారు. దక్షిణ భారతదేశం నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉప రాష్ట్రపతులు ఎన్నికయ్యారని గుర్తు చేస్తూ, బీజేపీలో కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్ష స్థాయి వరకు ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని ప్రధాని పేర్కొన్నట్లు తెలిపారు.

ఇక రైల్వే శాఖకు సంబంధించిన అంశాలపై కూడా కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయినట్లు వెల్లడించారు. ఆ సమావేశంలో తెలంగాణలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్రంలో అమృత్ భారత్ పథకం కింద 42 రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై చర్చించినట్లు తెలిపారు. అలాగే రూ.400 కోట్ల అంచనా వ్యయంతో హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ రెండో దశను పొడిగించే అంశంపై కూడా రైల్వే మంత్రితో మాట్లాడినట్లు వెల్లడించారు. కొమరవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రైల్వే మంత్రిని కోరినట్లు చెప్పారు.

ఇదిలా ఉండగా, ఓటు చోరీ అంటూ నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ అనైతికంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏ అంశంపై ఎలా మాట్లాడాలనే అవగాహన కూడా ఆయనకు లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఉండటం దేశానికి దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

## సర్పంచులు గ్రామాల్లో రాజకీయాలకు
# అతీతంగా పనిచేయాలి

- **మధిరలో నూతన సర్పంచులకు డిప్యూటీ సీఎం సన్మానం**
- **గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న భట్టి**
- **2047 విజన్‌తో తెలంగాణ నిర్మాణం**
- **సంక్షేమం, పెట్టుబడులపై ప్రభుత్వ ఫోకస్**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.

రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

## యూరియా బ్లాక్ మార్కెట్‌కు చెక్..
# కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్

- **ఇకపై యాప్‌లోనే యూరియా**
- **యూరియా పక్కదారి పట్టకుండా సర్కార్ కొత్త ప్లాన్**
- **పంటల సర్వేకు జర్మనీ కంపెనీతో తుది దశలో చర్చలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

రాష్ట్రంలో యూరియా కొనుగోళ్ల కోసం త్వరలోనే ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకురానున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. యూరియా అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు, పరిశ్రమలకు తరలిపోకుండా నేరుగా రైతులకే అందేలా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మీడియాతో ఈరోజు నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ఈ కీలక విషయాలను పంచుకున్నారు.

పత్తి అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన 'కపాస్ కిసాన్' యాప్ వంద శాతం విజయవంతమైందని, అదే స్ఫూర్తితో యూరియా యాప్‌ను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ యాప్‌పై రైతు వేదికల ద్వారా రైతుల అభిప్రాయాలు సేకరించామని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు. స్లాట్ బుకింగ్ వంటి విషయాల్లో రైతులకు సహాయం అందించేందుకు రైతు వేదికల వద్ద ఏఈవోలు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. కొందరు కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అదే సమయంలో, పంటల సర్వే కోసం శాటిలైట్ టెక్నాలజీని వినియోగించేందుకు జర్మనీకి చెందిన ఒక సంస్థతో చర్చలు తుది దశలో ఉన్నాయని తుమ్మల తెలిపారు. ఈ ఒప్పందం ఖరారైతే, వాస్తవంగా పంట సాగు చేసిన భూమికే 'రైతు భరోసా' సహాయం అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. కొండలు, గుట్టల వంటి సాగు చేయని భూములకు భరోసా నిలిపివేసి, ఆ నిధులను ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు మళ్లిస్తే రైతులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశాలపై త్వరలో కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.



# జీహెచ్ఎంసీ డీలిమిటేషన్‌పై రగడ

- **కౌన్సిల్ సమావేశంలో బీజేపీ సభ్యుల నిరసన**
- **డీలిమిటేషన్ కోసం జీహెచ్ఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం**
- **డివిజన్ల పునర్విభజనను వ్యతిరేకించిన బీజేపీ కార్యకర్తలు**
- **తీవ్రమైన నిరసనల మధ్య కౌన్సిల్ సమావేశం వాయిదా**




**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిని విస్తరించి, డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచిన నేపథ్యంలో డివిజన్ల పునర్విభజన (డీలిమిటేషన్) పై తీవ్ర వివాదం నెలకొంది. మంగళవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జీహెచ్ఎంసీ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించగా, బీజేపీ కార్పొరేటర్ల నిరసనల మధ్య సభ వాయిదా పడింది. సమావేశం ప్రారంభమైన వెంటనే అధికారులు డివిజన్ల డీలిమిటేషన్ ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను సభ ముందు ప్రవేశపెట్టారు. అయితే డివిజన్ల పునర్విభజనకు వ్యతిరేకంగా బీజేపీ కార్పొరేటర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సభను తాత్కాలికంగా వాయిదా వేశారు. డీలిమిటేషన్‌పై వచ్చిన అభ్యంతరాలను సమగ్రంగా సేకరించి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. అంతకుముందు సమావేశంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్ (ఖైరతాబాద్), తలసాని శ్రీనివాస్ యాదవ్ (సనత్‌నగర్), ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు మాట్లాడారు. డీలిమిటేషన్ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని, జనాభా నిష్పత్తి, భౌగోళిక సమతుల్యత, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకోలేదని వారు ఆరోపించారు. కొన్ని డివిజన్లలో ఓటర్ల సంఖ్య అసమానంగా ఉందని, మ్యాప్‌లు తప్పుడుగా ఉన్నాయని విమర్శలు గుప్పించారు.

సమావేశం జరుగుతున్న సమయంలోనే జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భాజపా కార్పొరేటర్లు బహిరంగ నిరసన చేపట్టారు. "డివిజన్ చోరీ జరిగింది" అంటూ నినాదాలు చేస్తూ, జీహెచ్ఎంసీ విడుదల చేసిన మ్యాప్‌లు తప్పులతడకగా ఉన్నాయని ఆరోపించారు. డీలిమిటేషన్ గెజిట్ పత్రాలను చించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ శాస్త్రీయంగా జరగలేదని, పారదర్శకత లోపించిందని బీజేపీ నేతలు మండిపడ్డారు. ఈ డీలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పటికే 2 వేలకుపైగా అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. భాజపాతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కూడా ప్రక్రియలో పారదర్శకత లేదని, సంప్రదింపులు జరగలేదని ఆరోపిస్తున్నారు. ఓఆర్ఆర్ లోపలి 27 పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేసిన తర్వాత ఈ పునర్విభజన చేపట్టారు. అయితే ఈ ప్రక్రియ రాజకీయ లబ్ధి కోసమే జరుగుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. మొత్తంగా జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ అంశం రాజకీయంగా మరింత వేడెక్కింది. అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల మధ్య ఉద్రిక్తత కొనసాగుతోంది.

# ప్రపంచస్థాయి ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్టు

- **వచ్చే నెలలో ట్రయల్‌రన్ నిర్వహిస్తాం**
- **వచ్చే ఏడాది జూన్ నాటికి ప్రారంభించాలని**
- **కసరత్తు చేస్తున్నాం**
- **ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తాం**
- **కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

**భోగాపురం, (ప్రజాస్వరం):**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆకర్షణీయంగా సిద్ధం చేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. వచ్చే నెలలో విమానాశ్రయంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందం కుదిరిన సందర్భంగా నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

భోగాపురం విమానాశ్రయాన్ని వచ్చే ఏడాది జూన్ నాటికి ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని, అయితే అనుకున్నదానికంటే నెలరోజులు ముందుగానే విమానాశ్రయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టు పూర్తైతే ఉత్తరాంధ్ర ప్రాంతం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విమానాశ్రయం చుట్టుపక్కల ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి వివరించారు. ఇందులో భాగంగానే విజయనగరం-విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎడ్యుసిటీ ఏర్పాటుతో విమానయాన రంగానికి అవసరమైన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఒకేచోట అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా అనేక విద్యాసంస్థలు, యూనివర్సిటీలు ఏర్పాటయ్యే అవకాశం ఉందని, యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ అందించవచ్చని రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. పైలట్లు, ఇంజినీర్లు, గ్రౌండ్ స్టాఫ్, ఎయిర్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో నిపుణులను తయారు చేయడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు, జీఎంఆర్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు కీలకంగా వ్యవహరించనున్నట్లు వెల్లడించారు. జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యు సిటీ ప్రాజెక్ట్‌గా నామకరణం చేసిన ఈ పథకం ద్వారా భోగాపురం ప్రాంతం విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి కేంద్రంగా మారుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.




## ఆంధ్రప్రదేశ్ కళింగ వైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన కోరాడ శ్రీనివాస్ రావు

**విజయవాడ, డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

విజయవాడ లో బీసీ సంక్షేమ సంఘం భవనం లోమంగళవారం ప్రమాణ స్వీకార మహోత్సవములకు.... చైర్మన్ గా బోయిన గోవిందరాజులు గారు మరియూ శ్రీహరిపురం పశ్చిమ నియోజకవర్గ విశాఖపట్నం జిల్లా కు చెందిన ఆంధ్రప్రదేశ్ కళింగ వైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కోరాడ శ్రీనివాస్ రావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేసినారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు కూటమి నాయకులు మరియు ఆత్మీయులు మరియు అభిమానులు మరియు మా శ్రేయోభిలాషులు మరియు స్నేహితులు మరియు మా కుటుంబ సభ్యులు సమక్షంలో ఈ యొక్క ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.



## వేములకొండ గ్రామంలో 7వ వార్డు నెంబర్ గా గెలుపొందిన అండాలు మల్లేష్ గౌడ్

**వలిగొండ డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామ టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ 7 వ వార్డు పులిపలుపుల అండాలు, మల్లేశం గౌడ్ గెలుపుకు సహకరించిన వార్డు లోని ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు వార్డుని అభివృద్ధి చేస్తానని ఏ సమస్యలున్న అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని వార్డు అభివృద్ధి కోసమే కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. నన్ను నమ్మి గెలిపించినందుకు వార్డు లోని ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.




# కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార మదంతో వ్యవహరిస్తున్నారు

- **కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార గర్వం పెరిగిపోయిందన్న కేటీఆర్**
- **ప్రభుత్వ నిధులు, ఇందిరమ్మ ఇళ్లు నేతల సొంత ఆస్తి కాదని స్పష్టీకరణ**
- **యూరియా కొరతను కప్పిపుచ్చుకునేందుకే కొత్త యాప్ డ్రామా**
- **బీసీ రిజర్వేషన్లు తగ్గించి రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శలు**
- **మరో రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం ఖాయం అని వ్యాఖ్యలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అధికార మదంతో, పెత్తందారీ ధోరణితో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ నేతల సొంత ఆస్తి కాదని, అవి ప్రజల సొమ్ము అని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో కేటీఆర్ మాట్లాడారు. "కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజలను, ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బెదిరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, అభివృద్ధి నిధులు కాంగ్రెస్ నేతల జాగీరు కాదు. లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారం రాజ్యాంగం ప్రకారం గ్రామసభలకు, సర్పంచ్‌లకే ఉంటుంది" అని కేటీఆర్ తేల్చి చెప్పారు.
ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఆర్థిక దుస్థితిని ఎద్దేవా చేసిన కేటీఆర్, కొందరు ఎమ్మెల్యేలు నిధుల కోసం ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాస్తున్నారని, మరికొందరు బహిరంగంగానే నిధుల కోసం వేడుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేలకే నిధులు లేనప్పుడు, గ్రామాలకు



నిధులు మంజూరు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రూ. 3,500 కోట్లు పొందేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీ రిజర్వేషన్లను 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేశారని ఆరోపించారు. చట్ట ప్రకారం ఈ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే చెందాలని, దానిని అడ్డుకునే అధికారం ఎవరికీ లేదని తెలిపారు. రైతుల సమస్యలపైనా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ హయాంలో ఇంటి వద్దకే రైతుబంధు, ఎరువులు వచ్చేవని, ఇప్పుడు బస్తా యూరియా కోసం రైతులు రోడ్లపై కొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. యూరియా కోసం ఏర్పడుతున్న పొడవైన క్యూలను దాచేందుకే ముఖ్యమంత్రి 'యూరియా యాప్' అనే డ్రామాకు తెరలేపారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు, రెండున్నరేళ్లలో కూలిపోవడం ఖాయమని, సర్పంచులు తమ పదవీకాలంలో చివరి రెండేళ్లు కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## మహాత్ముడిని అవమానిస్తారా?

**మొదటిపేజీ తరువాయి**

స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, ''మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కుల పట్ల ప్రధాని మోదీకి మొదటి నుంచే తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలన్న గాంధీ భావనకు ఎంజీ నరేగా ఒక సజీవ రూపం. ఎన్నో ఏళ్లుగా ఈ పథకం లక్షలాది గ్రామీణ కుటుంబాలకు జీవనాడిగా నిలుస్తోంది. కొవిడ్ వంటి కష్టకాలంలోనూ ఇది పేదలకు ఆర్థిక భద్రతను అందించింది'' అని పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంజీ నరేగా పథకం ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉందని రాహుల్ వ్యాఖ్యానించారు. అందుకే గత పదేళ్లుగా ఈ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు కేంద్రం చేస్తోందని, ఇప్పుడు పూర్తిగా రద్దు చేసే దిశగా అడుగులు వేస్తోందని ఆరోపించారు. గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్న ఈ బిల్లును దేశ ప్రజలు తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.



## భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**బూర్గంపహాడ్ డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బందికి అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.అగ్నిమాపక శాఖ అధికారులు అగ్నిప్రమాదాలకు దారితీసే కారణాలు, విద్యుత్ లోపాలు, దీపాలు, పూజా సామగ్రి వినియోగంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలను వివరించారు. అలాగే అగ్నిమాపక పరికరాల వినియోగం, ఎమర్జెన్సీ సమయంలో భక్తులను సురక్షితంగా బయటకు తరలించే విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భక్తులు అధికంగా సందర్శించే ఆలయాల్లో అగ్నిప్రమాదాల నివారణ అత్యంత కీలకమని, సిబ్బంది అప్రమత్తతే ప్రమాదాలను నివారించే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, దేవస్థానం అధికారులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఎన్నికల సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

- **ఎంపీడీవోకు తపస్ వినతి**

**మక్తల్ ప్రతినిధి డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

మూడవ విడతలో పాల్గొనే ఎన్నికల సిబ్బందికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత సిబ్బంది స్వంత గ్రామాలకు వెళ్లే విధంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన రెమ్యూనరేషన్ అందించాలని, పసి పిల్లలు ఉన్న తల్లులకు, అనారోగ్యంతో ఉన్న వారికి అత్యవసరమున్న ఉపాధ్యాయులకు కోరారు. మూడు విడతలు ఎన్నికలు కేటాయించబడ్డ మహిళా ఉపాధ్యాయులను మినాయించాలని కోరారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



షేర్ కృష్ణారెడ్డి, నరసింహ మండల గౌరవ అధ్యక్షులు నర్సింలు అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాకేష్, మోహన్ రావు సత్యనారాయణ రెడ్డి రవీందర్ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బుల్కపూర్ లో ఘనంగా క్రిష్టమస్ వేడుకలు

**శంకర్ పల్లి డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

ఈ వేడుకలు చర్చ్ అనివార్సరీ సందర్భంగా వికలాంగులకు బహుమతులు (దుపట్లు) చలికాలం దృష్టిలో పెట్టుకొని గత ఐదు సంవత్సరాలు గా జరిగిస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కుడా క్రిష్టమస్ వేడుకలు జరిపారు. మందిర ఆవిర్భావ దినోత్సవం మరియు క్రిష్టమస్ వేడుకలు బుల్కపూర్ మందిరంలో దేవునికి మహిమకరంగా జరిగాయి. ఈ వేడుకకి శంకర్ పల్లి ఎమ్మార్వో హాజరైయారు. పాస్టర్ అబ్రహం మరియు వాక్య సందేశకులు రెవ రెండ్ యేసుపాదం మరియు సంఘస్తుల సమక్షంలో దివ్యంగులకు బహుమతులు ఇవ్వడం క్రిష్టమస్ సందేశాన్ని వారికి వినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతు యేసుక్రీస్తు వారు ఈ లోకానికి మనుషులందరికి ఒక మార్గంగా ఉన్నారు వారి దగ్గర శాంతి సమాదానం అందరికి దొరుకుతుంది అని అన్నారు. అందరికి క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, శేఖర్, గోవర్ధన్, జీవన్, అనిల్, కర్ణాకర్, అనిల్, కమలాకర్, కార్తీక్, క్రిష్ణ సంఘస్తులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్నవారికి అపర్ణ హస్తం

- **ఎస్.కె లఫా జకాత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 7000 రూపాయల ఆర్థిక సాయం**

**బూర్గంపహాడ్ డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామం కి చెందిన షేక్ ఖాసిం అనారోగ్యంతో చికిత్స పొందుతూ నవంబర్ 11 తారీకు మృతి చెందిన విషయం తెలిసింది. అప్పటికే ఆయన తమ్ముడు అన్వర్ కూడా మరణించడంతో మరియు అన్వర్ కి ఇద్దరు చొప్పున పిల్లలు ఉండగా ఆయా కుటుంబాల్ని ప్రస్తుతం వద్దనే నివసిస్తూ జీవనాధారం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ధనసీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఖాసిం మరియు అన్వర్ కుటుంబాలకు ఒక నెల సరిపడే సుమారు 7000 విలువైన రేషన్ సామాన్లు సదాఖా రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిటెడ్ ముస్లిమ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షుడు ఎస్.కె లాల్ మొహమ్మద్ సాబీర్ అలీ ఎగ్ బాల్ నాగుల్ మీరా రజాక్ నసీర్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల రక్షణ చట్టాలు అమలు చేయాలి









**మెదక్, డిసెంబర్ 16 (ప్రజా స్వరం) :**

రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులపై పట్టిష్టమైన రక్షణ చట్టాలను తీసుకుని రావాలని హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది సమూల రాంరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ జిల్లా కోర్టు సముదాయ ప్రాంగణంలో ఆయన న్యాయవాదులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు తీసుకునివచ్చి, వారి పై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న జూనియర్ న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 41 సీఆర్పిసి కాకుండా అద్వకేట్ల పై జరుగుతున్న దాడుల విషయంలో కూడా అద్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తీసుకుని వస్తానని అన్నారు. ప్రతి న్యాయవాదికి 5 లక్షల ఉండే ఇన్సూరెన్స్ ను 10 లక్షలకు పెంచే విధంగా ప్రభుత్వానికి విన్నవిస్తానని అన్నారు. తెలంగాణ బార్ అసోసియేషన్ సభ్యుడిగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మార్కంటి రాములు, ప్రతాప్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పోచయ్య, సంతోష్ రెడ్డి, రవీందర్, రవి గౌడ్, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల సిబ్బందిని పరిశీలించిన సీఈవో

**మాసాయిపేట, డిసెంబర్ 17 (ప్రజాస్వరం) :**

మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య అన్నారు. మాసాయిపేట్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో నాలుగు రోజులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 13 మంది ఆర్వోలు, జోనల్ అధికారులు, 120 సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు మూడు రూట్లోకు చెందిన సిబ్బందిని పంపించినట్లు చెప్పారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**జగదేవ్ పూర్, ప్రజాస్వరం, డిసెంబర్15 :**

జగదేవ్ పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో మంగళవారం ఉదయం గ్రామానికి చెందిన పసుల జోజి (75) మృతిచెందగా మృతుడి కుటుంబ సభ్యులను నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్ తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు చేయూతనందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో తమ పంచాయతీ పాలకవర్గం తో పాటు గ్రామంలోని బిఆర్ఎస్ నాయకుల సహకారంతో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి సైమాన్ రెడ్డి, పసుల ఆంథోని, పండుగ కృష్ణ అంతోని రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాపు రెడ్డి ఉప సర్పంచ్ గోవింద్ పాలు సభ్యులు వెంకటయ్య, కర్రె శీను, జ్యోతిజోజప్ప కృష్ణవేణిమహేష్, మల్లేష్, శిరీషతిరుపతి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ తొలగించాలని నోటీసులు

- **తహసీల్దార్ గ్రేస్ బాయ్**

**నార్సింగి డిసెంబర్ 16 (ప్రజా స్వరం ) :**





నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతికత పెరిగి మనుషులకు అన్ని రకాల సౌలభ్యాలు అందుతున్నాయి. ఒకప్పుడు ఎవరికైనా సమాచారం అందించాలంటే పోస్ట్ కార్డు లేదా అత్యవసర పరిస్థితులలో టెలిగ్రామ్ ను ఆశ్రయించాల్సి వచ్చేది. నేటి యుగం లో సాంకేతికత పుణ్యమా అని సెల్ ఫోన్ (విప్లవం అనీ అనవచ్చు) రావడం తో వట్టి సందేశాలు కాకుండా అన్ని రకాల సమాచారాలు ఒక్కటేమిటి ప్రపంచమే మనిషి అర చేతిలోకి ఇమిడి పోయింది. సెల్ ఫోన్ వాడాలంటే వాటికి అందే సిగ్నల్ కోసం టవర్లు అవసరం. అలా సిగ్నల్ లభించడం కోసం సెల్ ఫోన్ కంపెనీ ఆపరేటర్లు అవసరమున్న చోట సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటు చేశారు. సిగ్నల్ అంది సెల్ ఫోన్లు నిరంతరాయంగా పని చేయడం కోసం ఏర్పాటు చేసిన టవర్లు కొన్ని చోట్ల దుర్వినియోగానికి పాలవుతూ, కొందరు బెదిరింపులకు (బ్లాక్ మెయిల్) పాల్పడడానికి వాడుకుంటున్నారు. మండల కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ వారు ఏర్పాటు చేసిన టవర్ అందుకు నిదర్శనం. గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉన్న ఈ టవర్ పై ఇప్పటి వరకు దాదాపు ఎనిమిది మంది ఎక్కి తమ డిమాండ్ ను పెట్టి తీర్చక పోతే దూకి చేస్తామని బెదిరించారు. నార్సింగి ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం మొదలుకుని ఈ నెల 14 న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో మద్దతు కోసం ఈ సెల్ ఫోన్ టవర్ పైకి ఎక్కి సాధనంగా వాడుకున్నారు. తరచూ ఇలా జరుగుతూ ఉండడం తో మండల ప్రజలలో ఆందోళన మొదలై నిరుపయోగంగా ఉన్న ఈ టవర్ ను తీసి వేయాలన్న డిమాండ్ మొదలయ్యింది. సెల్ టవర్ విషయం స్థానికి తహసీల్దార్ గ్రేస్ బాయి దృష్టికి తీసుకుని వెళ్లగా తహసీల్దార్ స్పందించారు. ఇటీవల ఎన్నికలలో తాండా పెద్దల మద్దతు కోసం పెద్ద తాండా కు చెందిన వ్యక్తి సెల్ టవర్ ఎక్కి అలజడి చేసినప్పుడు అతనికి సముదాయించి కిందకు దింపామని, అతను క్షేమంగా కిందకు రావడం తో పెద్ద ప్రమాదమే తప్పిందని, ఒక వేళ జరగ రానిది జరిగితే అనర్థం జరిగేది అని అన్నారు. నిరుపయోగంగా ఉండి దురుపయోగానికి గురి అవుతున్న టవర్ ను వెంటనే తీసేయాలని టవర్ ఏర్పాటు అయిన భూ యజమానికి నోటీసులు, పై అధికారులకు నివేదన పంపి వెంటనే టవర్ ను తీసివేసే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అప్పటి వరకు టవర్ ఎక్కడానికి రాకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని భూ యజమాని కి ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. కష్టం వచ్చినప్పుడు ధైర్యంగా ఉండి పోరాడాలని, చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య కోసం ప్రయత్నించడం లేదా ఇలా టవర్లు ఎక్కి ఇతరులకు ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని తహసీల్దార్ గ్రేస్ బాయి అన్నారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ




**మనోహరబాద్, ప్రజాస్వరం :**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన మహిళలకు భారత ప్రభుత్వం అందించే ఉచిత ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ లను పంపిణీ చేసినట్లు మండల బీజేపీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ తెలిపారు.మెదక్ జిల్లా మనోహరబాద్ మండలంలోని పోతారం గ్రామ నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన పుట్ట వినోద మహేందర్ తో కలిసి పోతారం లో అర్హులకు పథకం ద్వార దీని ద్వారా మహిళలకు అందజేసినట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన వంట కోసం LPG కనెక్షన్లు, స్టవ్, మరియు మొదటి రీఫిల్ ఉచితంగా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి, ఉపసర్పంచ్ నరేందర్,బూత్ అధ్యక్షులు మంచి సాయి రామ్, వార్డు సభ్యులు శ్రీహరి గౌడ్,వికాస్, సోషల్ మీడియా కన్వీనర్ గిరీష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

**నార్సింగి, డిసెంబర్ 16 (ప్రజా స్వరం) :**



మరో వ్యక్తికి పాలుకు ఇచ్చిన తన గొర్రెలను చూడడానికి వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయాడని కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు అందిందని నార్సింగి ఎస్ఐ బీమరి సృజన తెలిపారు. ఎస్ఐ సృజన తెలిపిన వివరాల ప్రకారం జప్తి శివునూరు కు చెందిన కంతి పోచయ్య (70) తన భార్య కంతి ఎల్లవ్వ తో పాటు ఉంటూ గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా గత వారం క్రితం తన గొర్రెలను మేపడానికి అదే గ్రామానికి చెందిన మాలోత్ రాజు కు పాలుకు ఇచ్చాడు. పాలుకు ఇచ్చిన ఆ గొర్రెల మంద జోగిపేట/ఆందోళ్ గ్రామ పరిధిలో ఉన్నందువల్ల చూసి రావడానికి పోచయ్య ఈ నెల 15 న మధ్యాహ్నం 12 గం ప్రాంతంలో ఇంటి నుంచి జోగిపేట కు బయలుదేరాడు. బయలు దేరినప్పుడు అతని సెల్ ఫోన్ ను ఇంట్లోనే వదిలి వెళ్ళాడు. మధ్యాహ్నమే బయలు దేరిన పోచయ్య రాత్రి వరకు కూడా చేరుకో లేదని మాలోత్ రాజు పోచయ్య కుటుంబ సభ్యులకు తెలిపాడు. పోచయ్య కోసం అన్ని చోట్లా వెతికినా అతని ఆచూకీ లభించలేదు. పోచయ్య కు గత రెండు సం. క్రితం పక్షవాతం వచ్చి అప్పటి నుంచి మందులు వాడుతున్నాడని, అప్పుడప్పుడు జ్ఞాపక శక్తి లేనట్లు ఉండే వాడని కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. పోచయ్య చామన ఛాయతో, ఎత్తు 5 ఫీట్ల 6 అంగుళాలు అని ఇంటి నుంచి వెళ్లేటప్పుడు తెలుపు రంగు చొక్కా, తెలుపు రంగు ధోవతి, తువ్వాల వేసుకున్నాడని తెలిపారు. పోచయ్య ఆచూకీ లభించిన వారు పోలీసులకు లేదా నార్సింగి ఎస్ఐ బీమరి సృజన కు 8712657938 నెంబరు పై సమాచారం అందించాలని కోరారు.

# నిశ్శబ్ద కాలం అమలు

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, డిసెంబర్ 16 (ప్రజా స్వరం):**



నెల 17వ తేదీన పోలింగ్ సందర్భంగా... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు...పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం 1:00 గంటల వరకు - నిశ్శబ్ద కాలం అమలు అవుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో మూడవ విడత,పరిగి మండలం, కుల్క చెర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ మండలాల లో జరిగే ఎన్నికల సందర్భంగా... ఈ నెల 17 వ తేదీన పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో,పోలింగ్ ముగింపు సమయానికి 44 గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 15 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి 17.12.2025 మధ్యాహ్నం 1:00 గంటల వరకు....కౌంటింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపారు. సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో కింది తెలిపిన కార్యక్రమాలు పూర్తిగా నిషేధించిన్నట్లు తెలిపారు ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు నిర్వహించరాదన్నారు. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా,సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 - సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# కాట్రియాల ఉపసర్పంచ్‌గా బాబునాయక్



**రామయంపేట, ప్రజాస్వరం :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ ఉప సర్పంచ్ గా సభావాత్ బాబు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించగా పదిమంది వార్డు సభ్యులు ఎన్నికయ్యారు. కౌంటింగ్ అనంతరం ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. సభావాత్ బాబు నాయక్ ను ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు





- **పోలింగ్ కేంద్రాల వద్ద బిఎస్ఎన్ 163 చట్టం అమలు**
- **పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి**
- **జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, డిసెంబర్ 16 (ప్రజా స్వరం) :**

శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్ జరిగే మండలాల్లో,గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎస్ ఎన్ 163 చట్టం అమల్లో ఉంటుంది *కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను గ్రామ కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 161 సర్పంచ్ స్థానాలకు, 1220 వార్డు స్థానాలకు మూడో విడత ఎన్నికల కు ఏర్పాటులు పూర్తి చేయడం. ఈ జరిగిందని, విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణగా విధులు నిర్వహించడానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి బ్యాలెట్ బాక్సులతో బయలుదేరడం జరిగిందని,పోలింగ్ స్టేషన్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మొదటి రెండో విడత పోలింగ్ నమోదులో మెదక్ జిల్లా 89% నమోదయింద ని రాష్ట్రంలో 05 స్థానంలో ఉన్నదన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు తమ ఓటు హక్కును వినియోగిం చుకుని ఓటింగ్ శాతం నమోదులో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నా రు..గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవం తం చేసేందుకు విధులు నిర్వహించే అధికారు లు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని, ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రిసైడింగ్ అధి కారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలు జరుగు ఆయా మండలాల గ్రామపంచాయతీలలో 163 (బిఎన్ఎస్) చట్టం పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సైలెన్స్ పీరియడ్ అమ లులోకి వస్తుందని తెలిపారు.పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వ హించరాదని ఆయన స్పష్టం చేశారు. సైలెన్స్ పీ రియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంగం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోబ డునని అన్నారు. 15 సాయంత్రం ఐదు గంటల నుండి 163 బి. ఎన్.ఎస్ చట్టం 18 వ తారీకు ఉదయం 10 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపా తంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణం లో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేద్దామనుకున్నా..



- **మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**జవహర్ నగర్, డిసెంబర్ 16, ప్రజాస్వరం:**

మేడ్చల్ నియోజకవర్గంలో రెండేళ్లుగా అభివృ ద్ధి అనేది లేదని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరం మల్లారెడ్డి అన్నారు. మంగళవారం గ్రేటర్ హైద రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డీలిమిటేషన్ పై చర్చ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అకౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న మల్లారెడ్డి మాట్లాడుతూ... మేడ్చల్ నియోజకవర్గం లోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జిహె చ్ఎంసి పరిధిలోని 150 డివిజన్ల చెత్తను తరలి స్తున్నారని కానీ అక్కడ ప్రజల జీవితాలను జిహె చ్ఎంసి అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కోట్ల రూపాయలు వెచ్చించి డంపింగ్ యార్డ్ కు క్యాపింగు, మురుగునీటి శుద్ధీకరణ చేశామని స్థానికంగా ఉన్న బస్తీలకు రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించామని ప్రస్తుతం అక్కడ కాలుష్యం రాజ్యమేలుతుందన్నారు భూమి, నీరు, గాలి కాలుష్యంగా మారిందని ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్న ఇప్పటివరకు అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపించారు. జిహెచ్ఎంసిలో ఒకవైపు ఫైనా న్షియల్ డిస్ట్రిక్ట్ లో కోట్ల రూపాయలకు ఎకరం భూమి బంగారు కొండను తలపిస్తుంటే అదే జి హెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ లో 150 డివిజన్ల చెత్తతో చెత్త కొండను నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రేటర్ లో విలీనం చేసిన జవహర్ నగర్ కు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి అభివృద్ధికి చేయాలన్నారు.

# బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**మెదక్ డిసెంబర్ 16 (ప్రజా స్వరం) :**



రామయంపేట్ మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నూతనంగా సర్పంచ్ గా గెలిచిన నవీన్ గౌడ్ ను మాజీ మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ తన రాజేందర్ రెడ్డి తో కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థుల గెలుపు గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ నిధులు కేంద్ర ప్రభుత్వం నుండే వస్తాయని మరోసారి గుర్తు చేశారు.

# మూడవ విడత పోలింగ్ సమన్వయంతో నిర్వహించండి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, డిసెంబర్ 16 (ప్రజా స్వరం) :**



మొదటి, రెండవ విడత ఎన్నికలను ప్రశాంతం గా నిర్వహించినట్లే మూడవ విడత ఎన్నికల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేసి పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ నెల 17 వ తేదీన మూడవ విడత ఎన్నికలు జరిగే పరిగిమం డలం కుల్కచర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ, మండలాల్లో.చేయాల్సిన ఏర్పాట్ల పైన అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, మండల స్పెషల్ అధికారులు, ఎం పి డి ఓ లు, తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ హాలునుండి మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూ షన్ సెంటర్ లో మెటీరియల్ పంపిణి ప్రణాళిక ప్రకారం సరిగ్గా జరగాలన్నారు. పి ఎస్ వారీగా మెటీరియల్ నెంబర్ ప్రకారం ఉండాలని, పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నా రు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడే సిబ్బంది ని ఏర్పాటు చేసు కోవాలన్నారు. ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకోవాలని, పోలింగ్ స్టేషన్ వారీగా మె టీరియల్ చెక్ చేసుకొని తీసుకోవాలని, మధ్యా హ్నం భోజనం అనంతరం పోలింగ్ స్టేషన్ లకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. పోలింగ్, కౌంటింగ్ కి సంబందించిన రిపోర్ట్ లన్ని నిర్దేశిత సమయం...లో ఫార్మాట్ లకు తగ్గట్టు గా టి పోల్ లో సబ్మిట్ చేయాలన్నా రు. ఎట్టి పరిస్థితి లో రీ కౌంటింగ్ చేయరాదని, సరియైన పద్ధతి లో కౌంటింగ్ జరిగేలా అధికా రులు చర్యలు చేపట్టాలన్నారు. నోడల్ అధికారు లు, ఆర్డీఓ, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు, జోనల్ ఆఫీసర్ లు, ఆర్వో లు, పి ఓ లు, ఓపిఓ లు, మైక్రో అబ్సర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి ఆర్ ఓ మంగీ లాల్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, నోడల్ అధికా రులు తదితరులు ఉన్నారు.



# నాపై అభియోగాలు అబద్ధం

- **కాట్రాల కాంగ్రెస్ యువ నాయకుడు కమ్మ రమేష్**

**రామాయంపేట, డిసెంబర్ 16 ( ప్రజాస్వరం ) :**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రి యాల గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పేట మండలంలోని కాట్రాల గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి అల్లాడి లావణ్య రమేష్ కొద్ది మెజార్టీతో ఓడిపోవడానికి కారణం తనపై అభియోగాలు మోపి దుష్ప్రచారం చేస్తున్నారని దుర్భాషలాడు తున్నారని కాట్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువత నాయకుడు కమ్మ రమేష్ ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే రోహిత్ రావు కు హనుమంతు రావు కు సదా పెట్టుబడి ఉన్నాను అన్నారు వారి సహకారంతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసుపత్రి చార్జీలు ఇప్పించ డం జరిగిందన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవడానికి తానే కారణమని టార్గెట్ చేసి ప్రచారం చేస్తున్నారన్నారు ప్రచారం చేస్తున్న వారు కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం సేవ చేశారని అభ్యర్థికి కనీసం ఓట్లు వేయించ లేదని ఆయన అన్నారు వారు పోటీ చేసిన స్థానాల్లో కనీసం 10 ఓట్లు కూడా రాబట్టలేకపోయారని విమర్శిం చారు అనవసరంగా కొందరు తనపై కావాలని కాంగ్రెస్ పార్టీ నుంచి దూరం చేయడానికి అభి యోగాలు చేస్తున్నారన్నారు అతని తల్లి మాట్లా డుతూ అమ్ము తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండడం కాక సేవ చేసామన్నారు తమ కుమారుడు రమేష్ ఎటువంటి ప్రతిఫలం లేకుండా కాంగ్రెస్ పార్టీకి సేవ చేశారన్నారు ఎన్ని కల్లో ఎంత అభ్యర్థికి అహర్నిశలు కానీ కొందరు వ్యక్తులు తన కుమారుడిని దోషిగా నిలబెట్టాలని ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందన్నారు తమ కుమారునికి ఎలాంటి హాని కలిగిన కలిగించిన వారిదే బాధ్యత అన్నారు దయచేసి ఎమ్మెల్యే గారు తన కుమారులను కాపాడాలని ఆమె అన్నారు

# క్రీస్తు ప్రవచన మార్గంలో ప్రేమను పెంచుదాం

- **పట్నం మహేందర్ రెడ్డి**

**మేడ్చల్ , డిసెంబర్ 16 (ప్రజాస్వరం) :**



క్రీస్తు ప్రవచన మార్గంలో ప్రేమ ను పెంచుతూ భారత రాజ్యాంగంలోని లౌకిక తత్వాన్ని పెంపొందించు దామిని శాసనమండలిలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలో క్రిస్మస్ పండుగ వేడుకలను ప్రా రంభించారు. మేడ్చల్ లోని జేవియర్ గార్డెన్ లో నిర్వహించిన యునైటెడ్ క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా పాల్గొని 50 చర్చిలకు 30 వేల చొప్పున 15 లక్షల నిధులను పంపిణీ మహేందర్ రెడ్డి పంపిణీ చేస్తున్నామ న్నారు. ఈ సందర్భంగా 2000 మంది క్రైస్తవు లకు క్రిస్మస్ సందర్భంగా ఇచ్చిన సామూహిక విందులో పాల్గొని సహా పంక్తి భోజనం చేశారు. క్రైస్తవులూ క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం క్రైస్తవులకు, మైనారిటీల ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలకు అవకాశం కల్పించిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ డీసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మైనారిటీల సం క్షేమానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని చెప్పారు. క్రీస్తు ప్రవచన మార్గంలో ప్రేమ,శాంతి సందేశం అందరూ అలవరచు కోవాలి అన్నారు. ఆర్డీవో ఉపేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మాజీ చైర్మన్ సత్యనారా యణ, ఆర్టీవో సభ్యులు జైపాల్ రెడ్డి,హజ్ కమిటీ సభ్యులు ముజీబ్, మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి, అల్వాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, తుంకి రమేష్ తదితరులున్నారు.

# జవహర్‌నగర్ సమస్యలు పరిష్కరించండి





- **కలెక్టర్ మనూ చౌదరికి కాంగ్రెస్ నాయకుల వినతి**

**జవహర్ నగర్, డిసెంబర్ 16, ప్రజాస్వరం :**

జవహర్ నగర్ సర్కిల్ లో ఉన్న సమస్యల పరి ష్కారం కోసం మంగళవారం మేడ్చల్ జిల్లా కలె క్టర్ మనూ చౌదరిని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. సుమారు 200 కాల నీల్లో విస్తరించిన జవహర్ నగర్ లో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివాసం ఉంటున్నారు. గత 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు. అయితే పాత ఇండ్ల స్థానంలో నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లేదా పాత ఇంటి స్థానంలో పక్కా ఇంటి నిర్మాణం చేపట్టడానికి కూడా అనుమతులు మంజూరు చేయాడం లేదు. గత ప్రభుత్వాలు ఇచ్చిన 58,59 జీవో ద్వారా వచ్చిన పట్టాలు ఇప్పుడు నూతనంగా ఇండ్లు పట్టుకోవడానికి అనుమతులు ఇవ్వక పోవడంతో ఏం చేయాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా ఇంకా మిగిలిన ఖాళీ స్థలాల అంశం న్యాయస్థానంలో ఉండడంతో అక్కడ చేపట్టాల్సిన ఒపెన్ జిమ్, సమీకృత మార్కెట్ నిర్మాణం, క్రీడా ప్రాంగణం లాంటివి పెండింగ్‌లో ఉండడంతో పనులు జరగ కపోవాడంతో ఖాళీ స్థలాలను కొందరు ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని కావునా దానికి సంబంధించిన పరిష్కారం తక్షణమే చూపి భూములు కాపాడాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

**దౌల్తాబాద్ డిసెంబర్ 16 (ప్రజాస్వరం) :**

మండల పరిధిలోని పోసానిపల్లి గ్రామానికి చెందిన అబ్రమైన రాములు నవంబర్ 11న పోసానిపల్లి నుంచి దౌల్తాబాద్ పట్టణానికి వచ్చి పనులు ముగించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో కోనయపల్లి గ్రామ సమీపంలో వెనుక నుంచి కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.స్థానికులు వెంటనే రాములును గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో ఉస్మానియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ ఒక కాలును తొలగించాల్సి వచ్చినట్టు వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ రహీముద్దీన్ మంగళవారం రాములు కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. రాములకు జరిగిన ప్రమాద వివరాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి తెలియజేశామని, బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గువ్వలేగి సర్పంచ్ అల్లిశేఖర్ రెడ్డి, గోవిందాపూర్ మాజీ సర్పంచ్ గుడిసె చంద్రమౌళి గౌడ్, అబ్రమైన కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ గుడి నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి

- **మల్లారెడ్డి పల్లి గ్రామంలో శరవేగంగా ఆలయ నిర్మాణం**

**గజ్వేల్ డిసెంబర్ 16 ప్రజాస్వరం.**

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం కడప నిర్మాణ కార్యకమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజలో పాల్గొన్న మల్లారెడ్డిపల్లి సర్పంచ్ యాదగిరి విజయలక్ష్మి ఈ కార్యకమంలో ఉప సర్పంచ్ సంతోష సత్యనారాయణ, గురుస్వాములు కుక్కల అంజగౌడ్,పిట్ల రాజు మాజీ సర్పంచ్ అంజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి, గ్రామ యువత మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## అబాకాస్ పోటీలో భాగ్యలక్ష్మి విద్యాలయం విద్యార్థి రాష్ట్రస్థాయిలో ఎంపిక

**మిరుదొడ్డి 16 డిసెంబర్ ( ప్రజాస్వరం ) :**

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయి ఎదగాలని అబాకాస్ డైరెక్టర్ వినయ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని భాగ్యలక్ష్మి విద్యాలయంలోని విద్యార్థి గున్నమ్మ గారి హాసిని అనే విద్యార్థి ఛాంపియన్ అవార్డు ప్రశంస పత్రం అందుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. భాగ్యలక్ష్మి విద్యాలయం కరస్పాండెంట్ నరసయ్య విద్యార్థి అభినందించారు. అనంతరం హాసిని స్టేట్ లెవెల్ కి ఎంపికపోవడం పట్ల భాగ్యలక్ష్మి విద్యాలయం ఉపాధ్యాయులకు మరియు గ్రామస్తులు విద్యార్థి హాసిని కి కృతజ్ఞతలు తెలిపారు



## రాష్ట్రపతి పర్యటనకు అధికారులు అప్రమత్తం

**మేడ్చల్–మల్కాజిగిరి డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో హకీంపేట విమానాశ్రయంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. పర్యటన సజావుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రహదారుల మరమ్మతులు, మొక్కల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, శామీర్‌పేట్ ఎమ్మార్వో సంయుక్త, ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాసమూర్తి, జిల్లా ఉద్యానశాఖాధికారి శ్రీధర్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసుల మీద చర్యలు తీసుకోవాలి.

- **పూర్తి ఆధారాలతో మెమోరాండం అందజేసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.**
- **రాజేష్ తల్లి భోజనం తీసుకొచ్చింది నిజం కాదా?**
- **ఆ భోజనాన్ని పోలీసులు లోపలికి తీసుకెళ్లి లాకప్ లో ఉన్న రాజేష్ కి ఇచ్చింది నిజం కాదా?**
- **పోలీసుల కస్టడీలో రాజేష్ లేకపోతే ఆ భోజనం ఎవరికి పెట్టారు ?**
- **తన తల్లి రాజేష్ ను చూపించమంటే పోలీసులు నిరాకరించింది నిజం కాదా అని ప్రశ్నించారు?**

**హైదరాబాద్ డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

కోదాడలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన చెందిన కర్ల రాజేష్ ను ఏ పిర్యాదు లేకుండానే చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకొని తీవ్ర చిత్రహింసలు పెట్టి అతని చావుకు కారకులైన చిలుకూరు ఎస్సై మరియు కోదాడ రూరల్ సీఐ అలాగే ఇతర పోలీసు సిబ్బంది మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి ని కలిశారు. ఈ మేరకు మృతుడి తల్లి కర్ల లలితమ్మతో కలిసి కర్ల రాజేష్ మృతికి సంబంధించిన సంపూర్ణ ఆధారాలు, సాక్ష్యాలు, సంబంధిత పత్రాలతో కూడిన మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా సంఘటనకు సంబంధించిన వాస్తవాలు, బాధిత కుటుంబం ఎదుర్కొన్న అన్యాయాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. కేసును నిష్పక్షపాతంగా, వేగవంతంగా విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. డీజీపి ని కలిసిన అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ " దేశంలోనే అత్యంత అరుదైన కస్టడీ డెత్ కర్ల రాజేష్ ది కావడం గమనార్హం అన్నారు. ఇప్పటి వరకు జరిగిన లాకప్ డెత్ లన్ని బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన తర్వాత లేదా ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత నిందితులను అదుపులో తీసుకొని పోలీసులు విచారిస్తున్న సందర్భంలో జరిగిన హింసల వల్ల జరిగాయని అన్నారు. కానీ ఏ ఫిర్యాదు లేకుండా, ఏ కారణం లేకుండా ఏ ఎఫ్ఐఆర్ లేకుండానే చట్ట విరుద్ధంగా తమ కస్టడీలోకి తీసుకొని తీవ్రంగా చిత్రహింసలు పెట్టి అమాయకుడి మృతికి పోలీసులు కారకులైన సంఘటన మాత్రం కేవలం కర్ల రాజేశ్ ది మాత్రమే అన్నారు. నవంబర్ 4 నుండి నవంబర్ 9 వరకు కర్ల రాజేష్ ను పోలీసులు చట్టవిరుద్ధంగా కస్టడీలో ఉంచుకున్నారని అన్నారు. చట్ట విరుద్ధమైన కస్టడీ, చట్ట విరుద్ధమైన చిత్రహింసలు రాజేష్ మరణానికి ప్రధాన కారణం అని అన్నారు. ఒకవేళ పోలీసులు చెబుతున్నట్లుగా సిఎంఆర్ఎఫ్ డబ్బుల విషయంలో రాజేష్ ను నవంబర్ 9వ తేదిననే అరెస్టు చేస్తే నవంబర్ 4 వ తేదీన రాజేష్ ను తన ఇంటికి వచ్చి తీసుకెళ్లిన కానిస్టేబుల్ రామారావు, హోంగార్డు నరసింహా రావు ఎవరు అని ప్రశ్నించారు. నవంబర్ 5 వ తేదీన అరవింద్ అనే కానిస్టేబుల్ రాజేష్ తన బైక్ పైన ఎక్కించుకొని ఆయన పనిచేస్తున్న పెట్రోల్ బంక్ వద్దకు తీసుకెళ్లింది నిజం కాదా అని ప్రశ్నించారు. 5 రోజులపాటు కోదాడ రూరల్ మరియు చిలుకూరు పోలీస్ స్టేషన్ వద్దకు రాజేష్ తల్లి భోజనం తీసుకొచ్చింది నిజం కాదా? ఆ భోజనాన్ని పోలీసులు లోపలికి తీసుకెళ్లి లాకప్ లో ఉన్న రాజేష్ కి ఇచ్చింది నిజం కాదా? పోలీసుల కస్టడీలో రాజేష్ లేకపోతే ఆ భోజనం ఎవరికి పెట్టారు ? తన తల్లి రాజేష్ ను చూపించమంటే పోలీసులు నిరాకరించింది నిజం కాదా అని ప్రశ్నించారు ? నవంబర్ 8 వ తేదీన బంధువులు ఒత్తిడి చేస్తే రాజేష్ తల్లిని లోపలికి తీసుకెళ్లి లాకప్ లో ఉన్న రాజేష్ ను చూపించిది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాజేష్ ను ఏ ఫిర్యాదు లేకుండా చట్టవిరుద్ధంగా పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారని చెప్పడానికి అనేక ఆధారాలు ఉన్నాయని అన్నారు. రాజేష్ ను తీవ్రమైన చిత్ర హింసలు పెట్టారని చెప్పడానికి అనేక ఆధారాలు ఉన్నాయని అన్నారు. రాజేష్ తీవ్రమైన చిత్రహింసలు ఎదుర్కొని కోర్టులో నడవలేని స్థితిలో ఉన్నప్పుడు పోలీసులు హైకార్ట్ అనే ఇంజక్షన్ తెప్పించి సహ నిందితుడైన శేఖర్ ద్వారా రాజేష్ నరానికి ఇంజక్షన్ వేయించింది నిజం కాదా అన్నారు. పోలీసులు డాక్టర్ల సూచన లేకుండా రాజేష్ కు చట్ట విరుద్ధంగా ఇంజక్షన్ తెప్పి వేయించి కోర్టుకు హాజరు పరిచారని అన్నారు. అందుకు సంబంధించిన సిరంజ్, ఇంజక్షన్ బాటిల్ మరియు మిగితా ఆధారాలను ఇప్పటికే సేకరించినట్లు తెలిపారు. కర్ల రాజేష్ మృతి సంఘటనలో కోదాడ రూరల్, చిలుకూరు పోలీసు స్టేషన్లు మరియు కోర్టు ప్రాంగణం, అలాగే వివిధ ప్రాంతాల సిసి ఫుటేజ్ లను పరిశీలించాలని అలాగే ఫిర్యాదారుడు మరియు నిందితులు మరియు పోలీసుల కాల్ డేటా, లొకేషన్ వివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపితే పూర్తి వివరాలు బయటకు వస్తాయని అన్నారు. పోలీసులు కాకమ్మ కథలు చెప్పి తప్పించుకోలేరని అన్నారు. ఇప్పటికే తన కుమారుని చావుకు చిలుకూరు ఎస్సై కోదాడ...







## కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి వార్డ్ నెంబర్ బండారు శరత్ బాబు**
- **సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వే అధికారులకు వినతి పత్రం**

**బూర్గంపహాడ్ డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వెంటనే ఆయా పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి రోగాల బారి నుండి ప్రజలను కాపాడాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి నాలుగో వార్డు నెంబర్ బండారు శరత్ బాబులు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం 13వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి బండారు శరత్ బాబు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నిర్మించిన సైడ్ డ్రైనేజీపై కల్వర్టు నిర్మించకపోవడం వల్ల చిన్న పిల్లలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాలువ పొంగి దోమలు పందులు సైరవిహారం చేస్తున్నాయని ఆ ప్రభావంతో కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అనేక మంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. కాలనీ మధ్యలో చెట్లు విపరీతంగా పెరిగి అడవిని తలపించే పరిస్థితి నెలకొందని వెంటనే గ్రామపంచాయతీ అధికారులు కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. వీధిలైట్లు కూడా వెలగటం లేదని సాయంత్రమైతే చిమ్మ చీకటి కమ్ముకొని ఇండ్ల నుండి బయటకు రావాలంటేనే భయం భయంగా గడపాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. పట్టణంలో అనేకచోట్ల సోలార్ లైట్లు వేశారని పేదలండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా సోలార్ లైట్లు వేసి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన స్థానిక సమస్యల సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని వెంటనే ఈ సమస్యలపై అధికారులు స్పందించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ సున్నం ప్రవీణ్ గంగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ జోన్-8 పరిధి చంద్ర నగర్లో అక్రమంగా అదనపు అంతస్తు నిర్మాణం.

- **పచ్చనోట్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు.**

**గోపాలపట్నం, డిసెంబర్ 16(ప్రజాస్వరం):**

జీవీఎంసీ జోన్ 8 పరిధి చంద్రం పాలెంలో ఒక భవనం అనుమతి జి ప్లస్ టుకు తీసుకుని జి ప్లస్ త్రీ నిర్మిస్తున్నారు. పచ్చ నోట్ల మత్తులో అధికారులు జోగుతుండటం వల్లే టౌన్ ప్లానింగ్ విభాగం అంతా అక్రమాల పుట్టగా తయారయ్యిందని ప్రజలు వాపోతున్నారు. ఈ నిర్మాణం పై ప్లానింగ్ సెక్రటరీ శ్రావణి చల్లని చూపు చూస్తూ ఆ బిల్డింగ్ మీద ఈగ వాలనియ్యడం లేదు. చట్టాన్ని తన చుట్టంగా మార్చుకున్న ఒక వ్యక్తి అనుమతులు తీసుకోకుం డానే అదనంగా మరో అంతస్తు నిర్మిస్తున్న సంఘటన వెలుగు చూసింది. జీవీఎంసీ జోన్ 8 పరిధిలో ఉన్న చంద్రనగర్లో సచివాలయం (21086463) ప్లానింగ్ సెక్రటరీ శ్రావణి సహకరిస్తుండడంతో అదనంగా మరో అంతస్తు నిర్మిస్తున్నారు. జోనల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ అధికా రులు విషయం తెలిసిన ప్లానింగ్ సెక్రటరీ తీసుకున్న ముడుపుల కారణంగా చర్యలు తీసుకోకుండా వెనకడుగు వేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం ద్వారా భారీ అవినీతికి సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు పాల్పడుతున్నారు. ఇందుకు ఉదాహరణ గానే ప్లానింగ్ సెక్రటరీ శ్రావణిని చెప్పుకోవచ్చు. ఈమె సహకారంతోనే జి ప్లస్ త్రీ నిర్మిస్తున్నట్లుగా తెలిసింది. జోనల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి కూడా పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అదనంగా మరో అంతస్తు నిర్మించడం ద్వారా ప్లానింగ్ సెక్రటరీ శ్రావణికి పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లుగా బహిరంగ ఆరోపణలు వినబడు తున్నాయి. అనుమతి లేకుండానే మూడవ అంతస్తు నిర్మిస్తున్నప్పటికీ చర్యలు తీసుకోకుండా చోద్యం చూడడానికి ఇదే ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే ఈ భవనంపై చర్యలు తీసుకోవాలని, ప్లాను కు విరుద్ధంగా నిర్మిస్తున్న అదనపు అంతస్తులు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999